ఆర్‌బిఐ నెం.93/2006-07

డిసిఎం (ఎన్‌ఇ) నెం.732/08.07.18/2002-03

అన్ని పబ్లిక్ మరియు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు,

ఫారిన్ మరియు స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుల

ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌లకు

అమ్మా/ఆర్యా,

## మాస్టర్ సర్క్యులర్-నోట్లు మరియు నాణెముల యొక్క మార్పిడి సదుపాయం

మాచే జారీ చేయబడిన మాస్టర్ సర్క్యులర్‌లో పొందుపరచిన నోట్లు మరియు నాణెముల యొక్క మార్పిడి సదుపాయం వివరాలతో కూడిన మా లేఖ డిసిఎం (ఎన్‌ఇ) నెం. జి-2/08.07.18/2002-03 తేది జులై 5, 2002ను చూడండి. పై విషయంలో చోటు చేసుకున్న మార్పులను అనుసరించి, సవరింపబడ్డ మాస్టర్ సర్క్యులర్‌ని మీ యొక్క సమాచారం మరియు అవసరమైన పక్షంలో తగు చర్యను చేపట్టే నిమిత్తం ఇందు వెంట పంపుతున్నాము.

మీ విశ్వాసపాత్రుడు

(యు.ఎస్.పాలీవాల్)

చీఫ్ జనరల్ మేనేజర్

---

## రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (నోట్ రిఫండ్) నిబంధనలు
## - పూర్తి అధికారాల అప్పగింత

సెక్షన్ 28లో పేర్కొన్న నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 సెక్షన్ 58 (2)లోని నిబంధనలతో కలిపి, తెలియజేసిన ప్రకారం, ఏ ఒక్క వ్యక్తికి కూడా భారత ప్రభుత్వం లేదా బ్యాంకుచే ముద్రించబడి ఉండి, పోగొట్టుకున్న, దొంగిలించబడిన, పాడైపోయిన లేదా అసంపూర్తిగా ఉన్న కరెన్సీ నోటు యొక్క విలువను భారత ప్రభుత్వం నుండి గానీ, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి గానీ తిరిగి రాబట్టుకొనే హక్కు కల్పింపబడలేదు. అయినప్పటికీ, యదార్థమైన వ్యవహారాలలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతిని పొంది, నిర్ణీత పరిస్థితులలో, నిబంధనలకు, పరిమితులకు లోబడి, అటువంటి కరెన్సీ లేదా బ్యాంకు నోట్ల విలువను ఉదార విషయంగా పరిగణించి, వాపసు చేయవలసి ఉంటుంది.

ప్రజల యొక్క సౌకర్యం మరియు ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ సదుపాయాన్ని విస్తృతపరచే ఉద్దేశంలో కరెన్సీ చెస్ట్‌లు కలిగి ఉన్న బ్యాంకు శాఖలన్నిటికీ రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా (నోట్ **రిఫండ్**) నిబంధనల ప్రకారం చిరిగిన/పాడైపోయిన/లోపాలున్న నోట్ల యొక్క మార్పిడికి సంబంధించిన అధికారాలను అప్పగించడం జరిగింది.

2) త్వరిత మార్పిడి సదుపాయాన్ని కల్పించడానికి ఈ దిగువ పేర్కొన్న రకాల యొక్క పాడైపోయిన, చిరిగిన నోట్లను కరెన్సీ చెస్ట్ లేని శాఖలతోసహా అన్ని బ్యాంకుల యొక్క శాఖలలో మార్పిడి చేసుకొనే అవకాశం ఇవ్వబడింది.

## పాడైపోయిన నోట్లు

1) ఏక సంఖ్యతో కూడిన నోట్లు అనగా- రు. 1/-, రు. 2/-, రు. 5/- మార్పిడికై సమర్పించబడిన నోటు రెండు కన్నా మించి ముక్కలుగా ఉండరాదు. నోటు యొక్క ఆవశ్యక లక్షణాలేవీ కూడా కనబడకుండా పోవడం, మరియు నోటు యొక్క పూర్తి నెంబరు చినిగిపోయి ఉండకుండా ఒక ముక్కపై పూర్తిగా కనబడుతూ ఉండాలి.

2) రెండు లేక అంతకన్నా ఎక్కువ సంఖ్యలు కలిగిన నోట్లు అనగా- రు. 10/-, రు. 20/-, రు. 50/-, రు. 100/-, రు. 500/-, రు. 1000/- సమర్పించిన నోటు రెండు కన్నా ఎక్కువ ముక్కలుగా అయి ఉండరాదు. నోటు యొక్క ఆవశ్యక లక్షణాలు ఏ ఒక్కటీ కూడా కనబడకుండా పోకూడదు. సమర్పించబడిన రెండు ముక్కలు కూడా ఒకే నోటుకు సంబంధించినవి అయి ఉండాలి. నోటు పూర్తి నెంబరు చింపబడకుండా అదే నోటుకు చెందిన రెండు ముక్కలపై పూర్తిగా కనబడుతూ ఉండాలి.

పైన తెలిపిన తరహా నోట్లను పాడైపోయిన నోట్లుగా పరిగణించి, పాడైపోయిన నోట్లతో కలిపి ఉంచబడతాయి. ఈ పనికిరాని నోట్లు ఎటువంటి పరిస్థితిలో కూడా తిరిగి జారీచేయబడిన నోట్లుగా ప్రజలకు జారీ చేయబడక, బ్యాంకులలోని కరెన్సీ ఛెస్ట్‌లలో రిజర్వు బ్యాంకు కార్యాలయాలకు ఛెస్ట్‌కు సంబంధించిన చెల్లింపులతో పాటుగా పంపటానికి గాను భద్రం చేయబడి ఉండాలి.

అతిగా పెళుసుబారిన, కాలిన, నల్లని మరకలతో కూడిన, అతుక్కుపోయిన నోట్లు అతిగా పెళుసుబారిపోయి లేదా బాగా కాలిపోయిన, నల్లగా మారిన లేదా విడదీయడానికి వీలు కాకుండా ఒకదానికొకటి అతుక్కుపోయిన మరియు సాధారణ నిర్వహణకు పనికిరాని నోట్లు శాఖలలో మార్పిడి నిమిత్తం స్వీకరింపబడవు. అయితే, ఈ నోట్లను కలిగి ఉన్నవారికి, వీటిని సంబంధిత రిజర్వు బ్యాంకు జారీ కార్యాలయాలలో దాఖలు చేయమని సూచించాలి. ఈతరహా నోట్లు ఒక 'ప్రత్యేక విధానం' ద్వారా మార్పిడికి సంబంధించిన నిర్ణయాన్ని తీసుకోవడం

జరుగుతుంది.

3) శాఖలోని ప్రతి ఒక్క ఇన్‌ఛార్జి అధికారి, అనగా శాఖ మేనేజర్ మరియు ప్రతి ఒక్క అకౌంట్స్ లేదా శాఖ యొక్క నగదు విభాగం ఇన్‌ఛార్జి అధికారి, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (నోట్ రిఫండ్) నిబంధనలు 1975 (1980 వరకు మార్పులకు లోను కాబడినవి) ను అనుసరించి, మార్పిడికై దాఖలు కాబడిన నోట్ల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి, నిర్ణీత అధికారిగా వ్యవహరించబడతారు. సదరు నిర్ణీత అధికారి పాడైపోయిన నోట్లను నిర్ధారించిన తదుపరి, అతని యొక్క ఆదేశాన్ని తేదీ మరియు సంతకంతో సహా 'పే'/'పెయిడ్'/ 'రిజెక్ట్' స్టాంపుతో ధ్రువీకరించి రికార్డు చేయవలసి ఉంటుంది. ఈ 'పే'/'పెయిడ్'/'రిజెక్ట్' స్టాంపులు సంబంధిత బ్యాంకు మరియు శాఖల యొక్క పేరును కూడా కలిగి ఉండాలి. ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు లేదా ఏ ఇతర బ్రాంచి పేరుతోనైనా పే/పెయిడ్ స్టాంపులను కలిగి ఉన్న లోపాలు గల నోట్లను చెల్లింపు కొరకై మళ్ళీ హోదాగల ఏ బ్యాంకు శాఖలోనైనా దాఖలు చేసినట్లయితే, ఆర్‌బిఐ (నోట్ రిఫండ్) నిబంధనలలోని 5(1) ప్రకారం సదరు నోట్లు తిరస్కరింపబడటమే కాక, నోటుపై ఉన్న స్టాంపును దాఖలు చేసిన వ్యక్తికి చూపి, ఒకసారి చెల్లింపు చేయబడిన నోట్ల యొక్క విలువను తిరిగి చెల్లించడం జరగదని అతనికి అవగాహన కల్పించాలి. పొరబాటుగా కూడా పే/పెయిడ్ స్టాంపులను కలిగి ఉన్న లోపాలు గల నోట్లకు సంబంధించి, చెల్లింపులు చేయరాదన్న ఆదేశాలు అన్ని బ్యాంకుల బ్రాంచీలు కలిగి ఉన్నాయి.

బ్యాంకు శాఖలు తమ వినియోగదారులకు పే/పెయిడ్ స్టాంపులను కలిగి ఉన్న లోపాలు గల నోట్లను ఏ బ్యాంకు నించి గానీ, లేదా ఏ వ్యక్తి నించి గానీ స్వీకరించరాదని హెచ్చరికలను జారీ చేయాలి.

4) నినాదాలు మరియు రాజకీయ స్వభావం గల సందేశాలు నోటుపైన వ్రాసి ఉన్నట్లయితే, ఆ నోటు యొక్క చట్టబద్ధ దాఖలు మరియు సదరు నోటు యొక్క క్లెయిము ఆర్‌బిఐ (నోట్ రిఫండ్) నిబంధనలలోని 5(2) ప్రకారం తిరస్కరింపబడతాయి. అదేవిధంగా నోటుపై చిత్రించి ఉన్న అంశాలను చెరిపివేసిన సందర్భాలలో కూడా ఆర్‌బిఐ (నోట్ రిఫండ్) నిబంధనలలోని 5(2) ప్రకారం తిరస్కరించబడతాయి.

5) ఉద్దేశ్య పూర్వకంగా నోట్లను చించడం లేదా పాడు చేయడం జరిగి, వాటిని మార్పిడి విలువ చెల్లింపుకై దాఖలు చేసిన పక్షంలో ఆర్‌బిఐ (నోట్ రిఫండ్) నిబంధనలలోని 5(2)(ii) రూలు కింద తిరస్కరించడం జరుగుతుంది. చినిగిన/పాడైపోయిన నోట్లకు సంబంధించి, ఉద్దేశ్యపూర్వకంగా పాడుచేసినవి/చింపినవి అని ఖచ్చితంగా తేల్చి చెప్పగలగటం కష్టమే అయినప్పటికీ, వాటిని నిశితంగా పరిశీలించి చూస్తే, ఆ నోట్ల దాఖలు వెనుక ఏమైనా మోసపూరితమైన ఉద్దేశ్యం ఉన్న

విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవచ్చు. ప్రత్యేకించి, అధికసంఖ్యలో ఇటువంటి నోట్లను దాఖలు చేసినపుడు, ఆ నోట్ల యొక్క చిరుగులు, మరకలు, రూపురేఖలు కనిపించకుండా పోయిన భాగాలకు సంబంధించి, అన్ని నోట్లు ఒకేమాదిరిగా పాడవడం లేదా చిరగడం జరిగి ఉండడాన్ని బట్టి కూడా ఆ విషయాన్ని గ్రహించవచ్చు. అటువంటి సందర్భాలలో దాఖలు చేసిన వ్యక్తి పేరు, దాఖలు పరచిన నోట్ల యొక్క సంఖ్య, మరియు వాటి ముఖ విలువ మొదలైన వివరాలతో శాఖ యొక్క పాలనా పరిధికి సంబంధించిన డిప్యూటీ/జనరల్ మేనేజర్, రిజర్వు బ్యాంకు జారీ విభాగం వారికి నివేదించాలి. అధిక సంఖ్యలో ఇటువంటి నోట్లను మార్పిడి కోసం దాఖలు పరచిన సందర్భంలో, విషయాన్ని స్థానిక పోలీసులకు కూడా తెలియపరచాలి. ప్రైవేటు నగదు మార్పిడిదారులు/లోపాలు గల నోట్ల మార్పిడిని వృత్తిగా స్వీకరించిన డీలర్లకు ఈ సదుపాయం ప్రయోజనం కలిగించేదిగా ఉండకుండా బ్యాంకు శాఖలు జాగ్రత్త వహించాలి.

6. మా యొక్క జారీ కార్యాలయాలకు, ప్రాధాన్యతా క్రమంలో కరెన్సీ ఛెస్ట్ బ్యాంకులలోని 'ప్రిస్క్రైబెడ్ ఆఫీసర్స్'కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా ఆదేశాలు అంది ఉన్నాయి. 'ప్రిస్క్రైబెడ్ ఆఫీసర్లు' గా హోదా కల్పించబడిన అధికారులను మాత్రమే శిక్షణ కార్యక్రమానికి పంపేటట్లుగా చూడాలి. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రిస్క్రైబెడ్ ఆఫీసర్లకు లోపాలు గల నోట్ల చెల్లింపు విధానంలో నిర్ణయం తీసుకోవడానికి అనువుగా ఉండి ఈ విషయం పట్ల అవగాహన మరియు విశ్వసనీయతను కల్పించే ఉద్దేశంతో నిర్వహింపబడేవి కాబట్టి, సంబంధిత శాఖలలోని ప్రిస్క్రైబ్డ్ అధికారులు ఈ శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి.

7. హోదా గల బ్యాంకు శాఖలన్నీ కూడా, వారి వారి శాఖల ఆవరణలలో ఒక ప్రత్యేక ప్రాంతంలో నోట్ల మార్పిడి సదుపాయం అందుబాటులో ఉంచిన విషయాన్ని వెల్లడి చేస్తూ,

'ఇచ్చట పాడైపోయిన నోట్లు స్వీకరింపబడి మార్పిడి చేయబడును అన్న వాక్యాన్ని వ్రాసి ప్రదర్శించవలసి ఉంటుంది. తమచే హోదాను కల్పింపబడిన అన్ని శాఖలలోను ఈ నోట్ల మార్పిడి ప్రక్రియ చేపట్టబడే విధంగా బ్యాంకులు చూసుకోవాలి.

8. రు.1000/- ల ముఖ విలువ కలిగిన నోట్లను వాడుకలోకి తీసుకు వచ్చేటపుడు నోట్ రిఫండ్ నిబంధనలలో 'అయిదు వందల రూపాయలు' అన్న పదం ఉన్న చోట్లలో 'ఒక వెయ్యి రూపాయలు' అన్న పదాన్ని రు. 500/-లు అనే సంఖ్య ఉన్న చోట్లలో రు. 1000/-లు అనే సంఖ్యను మార్పు చేసుకోవాలి. ఈ మేరకు, రు. 500/-ల వరకు ముఖ విలువలు కలిగి ఉన్న నోట్లకు వర్తింప జేయవలసిన నిబంధనలనే, రు. 1000/-ల ముఖ విలువ కలిగిన నోట్లకు కూడా వర్తింప చేయవలసి ఉంటుంది. కాబట్టి, ఆర్‌బిఐ (నోట్ రిఫండ్) నిబంధనలను రు. 10/-, రు. 20/-, రు. 50/-, రు. 100/-, రు. 500/- ల నోట్లను ప్రస్తుతం నిర్ణయిస్తున్న విధంగానే రు. 1000/-

ల ముఖ విలువ గల నోట్లను కూడా నిర్ణయించవలసి ఉంది.

9. రిజర్వు బ్యాంకు జారీ కార్యాలయాల పరిధిలో ఉన్న కరెన్సీ చెస్ట్‌ల వద్ద ఉన్న నిర్ణయించిన నోట్ల యొక్క ఆడిట్‌కు సంబంధించి. పెయిడ్ నోట్ల యొక్క పూర్తి విలువను కరెన్సీ చెస్ట్ శాఖలు రిజర్వు బ్యాంకు జారీ కార్యాలయానికి, నిర్ణయింపబడిన పద్ధతిలోతదుపరి పాడైపోయిన నోట్ల కలిపి రెమిట్ చెయవలసి ఉంటుంది. కరెన్సీ చెస్ట్‌ను నిర్వహిస్తున్న శాఖ యొక్క నగదు నిల్వలో ఉన్నటువంటి సగం విలువ చెల్లించిన మరియు తిరస్కరింపబడిన నోట్లను అన్నింటినీ ప్రత్యేకంగా గానీ, పూర్తి విలువ చెల్లించిచబడిన నోట్లతో కలిపి గానీ అవసరమైన సమయంలో రిజిస్టరు పోస్టు లేదా ఇన్సూర్డ్ పోస్టు ద్వారా గానీ పంపవలసి ఉంటుంది. పూర్తి చెల్లి ంపు జరిగిన నోట్లను చెస్ట్ యొక్క నగదు చెల్లింపుగా పరిగణించి, ప్రస్తుతం జాబితా చేయబడిన నోట్ల యొక్క ఖాతాలో వ్రాయాలి. సగం విలువ చెల్లించిన, మరియు తిరస్కరించిన నోట్లను, క్లెయిమ్స్ విభాగంలో దాఖలు చేసిన నోట్లుగా పరిగణించి సంబంధించిన తగిన చర్యలను చేపట్టాలి.

10. దేశంలోని అన్ని ప్రాంతాలలో కరెన్సీ చెస్టు నిర్వహిస్తున్న బ్యాంకులన్నింటినీ, ఈ దిగువ చూపిన విధంగా, అత్యధికమైన క్రియాశీలత మరియు ఉత్సాహాలతో సేవలను ప్రజలకు అందించినట్లయితే వారికి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలకు ఈ పనుల నిమిత్తం వెళ్ళే అవసరం ఉండదు.

ఎ) తాజా/మేలైన నాణ్యత గల అన్ని డినామినేషన్ల నోట్లు మరియు నాణెముల యొక్క డిమాండుకు తగ్గ చేర్యలను చేపట్టడం.

బి) పాడైపోయిన నోట్లను మార్పిడి చేయడం

సి) లావాదేవీలకు లేదా మార్పిడికి సంబంధించి, నోట్లను, నాణాలను స్వీకరించడం.

కరెన్సీ చెస్ట్‌లతో ఉన్న అన్ని బ్యాంకుల శాఖలు కూడా పాడైపోయిన/శిధిలమైన నోట్ల మార్పిడి సదుపాయాన్ని కల్పించాలి. పాడైపోయిన నోట్లు ఆర్‌బిఐ (నోటు రిఫండ్) నిబంధన 1975 (1980 వరకు మార్పు చేయబడినది) ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో ఉంచబడిన అంశాల ప్రకారం నిర్ణయింపబడవలసి ఉంది.

శాఖలలో ఈ సదుపాయాన్ని నిర్వహిస్తున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రజలకు సమాచారాన్ని అందించాలి.

10. (ఎ) రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు మరియు వాణిజ్య బ్యాంకులకు మధ్యన ఒప్పందం ప్రకారం, బ్యాంకు శాఖలలో కరెన్సీ చెస్ట్‌లు మరియు/లేదా చిన్న నాణేల డిపోలు ఏర్పాటు చేసుకోవాలంటే సంబంధిత బ్యాంకు శాఖలు నాణేల విలువకు నోట్ల మార్పిడి విధానానికి

అంగీకరించాలి. ఈ విషయంలో బ్యాంకులు సంబంధిత శాఖలకు నిర్దేశించవలసిన సూచనలు.

1) వివిధ ముఖ విలువలు కలిగి ఉన్న అన్ని నాణేలను స్వీకరించి, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు సదరు నాణేల విలువకు సమానమైన నోట్లను, ఎటువంటి అభ్యంతరాలను సూచించకుండా చెల్లించాలి.

2) అధిక సంఖ్యలో నాణేలను మార్పిడి కోసం సమర్పించినట్లయితే బ్యాంకు శాఖల వారు లెక్కింపు యంత్రాలను వాడటం లేదా, సదరు నాణేల బరువు ప్రాతిపదికగా లేదా రెండు విధానాలను ఉపయోగించి విలువను చెల్లించాలి.

3) రూపాయి నాణాలను చెస్ట్ నిల్వలలో భాగంగా మరియు అంతకంటే తక్కువ విలువగల నాణాలను చిన్న నాణేల డిపోల నిల్వలుగా పరిగణించి స్వీకరించాలి.

4) ప్రస్తుతం అమలులో ఉన్న నిర్ణీత విధానం ద్వారా 5పై, 10పై, మరియు 20పై విలువగల నాణేలను, చిన్న నాణాల డిపోలు హైదరాబాద్, కలకత్తా మరియు ముంబయి భారత ప్రభుత్వ నాణాల ముద్రణశాలకు, నిర్ణీత కాలవ్యవధులలో పంపుతూ ఉండాలి.

బ్యాంకులు తమ యొక్క అన్ని శాఖలకు, వివిధ ముఖ విలువలు కలిగిన నాణాలను వినియోగదారులు కౌంటర్లలో మార్పిడి నిమిత్తం లేదా ఖాతాలో డిపాజిట్ చేసే నిమిత్తం దాఖలు చేసినపుడు, స్వీకరించవలసిందిగా నిర్దేశాలను జారీ చేయవలసి ఉంది. ఆ నాణాలలో స్వల్ప ముఖ విలువ కలిగిన నాణాలను వాటి బరువు ప్రమాణంగా ద్వారా స్వీకరించవచ్చు. అయితే, ఒక్కొక్క దానిలో 100 నాణాలను పాక్ చేసి ఉన్న పాలిథిన్ సంచులలో నాణాలను బ్యాంకుకు సమర్పించినట్లయితే, అటు బ్యాంకులకు, ఇటు వినియోగదారులకూ కూడా సులభంగా ఉండి, అటువంటి సంచులను కౌంటర్లలోనే ఉంచి, అవసరమైనపుడు నాణాలను కస్టమర్ల కొరకు వినియోగించుకోవచ్చు. ఈ విషయానికి సంబంధించిన నోటీసును బ్యాంకు ఆవరణ లోపల గానీ, ఆవరణకు బయటగానీ సరైన స్థానంలో ఉంచి ప్రదర్శించడం ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేయవచ్చు. 5పై, 10పై।।, 20పై।। ముఖ విలువ గల అల్యూమినియం నాణాలు, 10పై।। ముఖ విలువ గల అల్యూమినియం బ్రాండ్ నాణాలు, స్టెయిన్‌లెస్ నాణాలు, 25పై।। ముఖ విలువ కలిగిన కప్రొనికెల్ నాణాలు, 5పై।। మరియు ఒక రూపాయి ముఖ విలువ గల నాణాలను తీసివేసి, మింట్‌కు పంపేందుకుగాను, వినియోగదారులను ఈ ముఖ విలువలు గలిగిన నాణాలను ప్రత్యేకంగా పాకెట్లలో కట్టి, మరియు, నాణాల తయారీలో వాడిన లోహాల ఆధారంగా వాటిని వేరుచేసి, ప్రతి వంద నాణాలను ఒక పాకెట్ చొప్పున, కౌంటర్లలో సమర్పించడానికి ముందే తయారుచేసి దాఖలు చేయవలసిందిగా వినియోగదారులను, బలవంతం చేయకుండా కేవలం అభ్యర్థించవలసి ఉంది. ప్రస్తుతం చెలామణి అవుతున్న

25పై॥, 50పై॥ మరియు ఒక రూపాయి ముఖ విలువ కలిగిన స్టెయిన్‌లెస్ స్టీలు నాణాలు, మరియు 2 రూ., 5 రూ., ముఖ విలువ కలిగి ఉన్న కుప్రొనికెల్ నాణేలను కూడా స్వీకరించేందుకుగాను ఇటువంటి విధానాలనే అనుసరించవలసి ఉంది. బరువు తూచే ప్రక్రియలో అధికమైన తేడాలు వస్తున్నట్లుగా గమనించినట్లయితే, లెక్కింపు యంత్రాలను వాడవచ్చు.

శాఖలలో నాణాలను నిల్వ చేసే విషయానికి సంబంధించిన సమస్యను నివారించేందుకుగాను, 5పై॥, 10పై॥, 20పై॥ ముఖ విలువ గల అల్యూమినియం నాణాలు, 10పైసల అల్యూమినియం బ్రాంజ్ నాణాలు, 10 పైసల స్టెయిన్‌లెస్ స్టీలు నాణాలు, మరియు 25 పైసలు, 50 పైసలు మరియు ఒక రూపాయి నాణాలను మీ బ్యాంకు యొక్క కరెన్సీ చెస్ట్ మరియు చిన్న నాణాలను డిపోలు గల శాఖల ద్వారా (లేదా లింక్ కరెన్సీ ఛెస్ట్ మరియు ఇతర బ్యాంకుల యొక్క నాణాల డిపోల శాఖలు) ముంబై, కోలకటా, హైదరాబాద్‌లలో ఉన్న భారత ప్రభుత్వ మింట్‌లకు ప్రస్తుతం అమలుపరుస్తున్న విధానాలను అనుసరించి పంపవచ్చు. 25 పై॥, 50పై॥ మరియు ఒక్క రూపాయి స్టెయిన్‌లెస్ స్టీల్ నాణాలు, 2రూ., 5రూ., మరియు 5రూ. ముఖ విలువ గల క్యుప్రొనికెల్ నాణాలు తిరిగి చెలామణికై వినియోగించవచ్చు. కొన్ని సందర్భాలలో డిమాండ్ లేని కారణంగా ఈ నాణాల నిల్వలు కరెన్సీ ఛెస్ట్/చిన్న నాణేల డిపోల సామర్థ్యానికి మించి పేరుకుపోయి ఉన్నట్లయితే, సంబంధిత సర్కిల్ యొక్క రిజర్వు బ్యాంక్ జారీ విభాగాన్ని నాణాలు రెమిట్ చేసే విషయంలో సహాయం కోరవచ్చు.

బ్యాంకుల యొక్క రీజనల్ మేనేజర్లు/జోనల్ మేనేజర్లు, శాఖలలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించి, ఈ విషయంలో అనువర్తనలకు సంబంధించిన పరిస్థితిని ముఖ్య కార్యాలయానికి నివేదించినట్లయితే, హెడ్ ఆఫీసు, నివేదికలను సమీక్షించి, తగినటువంటి నివారణ చర్యలను అవసరమైన చోట్ల చేపడుతుంది.

ఈ విషయంలో సూచిత నిబంధనలను అమలు జరుపక పోయినట్లయితే, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చే జారీ చేయబడిన ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా భావింపబడుతుంది.

---------------------------------------------------------------

**అనుబంధం**

## మాస్టర్ సర్క్యులర్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (నోట్ **రిఫండ్**) నిబంధనలు-అధికారాలను అప్పగించడం ప్రధాన ప్రకటన పత్రం చేత క్లుప్తీకరించబడిన సర్క్యులర్ల జాబితా

| సర్క్యులర్ నెం. | తేది | విషయం |
| --- | --- | --- |

| | | |
|---|---|---|
| జి-67/08.07.18/96-97 | 18-2-1997 | ఆర్‌బిఐ (నోట్ **రిఫండ్**) నిబంధనలు 1975 కరెన్సీ ఛెస్ట్‌లను నిర్వహిస్తున్న ప్రైవేటురంగ బ్యాంకులకు పూర్తి అధికారాల అప్పగింత |
| జి-52/08.07.18/96-97 | 11.1.1997 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు లోపాలు గల నోట్ల మార్పిడి అధికారాలను అప్పగించటం - పే/పేయిడ్ స్టాంపులు వేసి ఉన్న నోట్లను డిస్పోస్ చేయడం. |
| జి-24/08.01.01/96-97 | 03-12-1966 | చిరిగిన నోట్లను మార్పిడికై స్వీకరించటం సులభతరం చేయడం |
| జి-64/08.07.18/95-96 | 18.5.1996 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - పిబిసిల యొక్క శాఖలకు పూర్తి అధికారాల అప్పగింత మరియు లోపాలు గల నోట్ల మార్పిడి సదుపాయ కల్పన గురించిన ప్రచారం |
| జి-71/08.07.18/92-93 | 22-6-1993 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - లోపాలు గల నోట్లను మార్పిడి నిమిత్తం పిఎస్‌బి శాఖలకు పూర్తి అధికారాల అప్పగింత పథకం - ప్రచారం |
| జి-83/సిఎల్-1 (పిఎస్‌బి)/91-92 | 06-5-1991 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - పిఎస్‌బి ల యొక్క ఛెస్ట్ శాఖలకు అధికారాల అప్పగింపు |
| జి-74/సిఎల్-(పిఎస్‌బి) (జనరల్) - 90-91 | 05-06-1991 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - పిఎస్‌బిలకు పూర్తి అధికారాలను |

| | | |
|---|---|---|
| | | అప్పగించడం |
| 5.5.సిఎల్-1 (పిఎస్‌బి) 90-91 | 25-9-1990 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు పూర్తి అధికారాలను అప్పగించే పథకం |
| 173/సిఎల్-1/84/85 | 02.4.1985 | పిఎస్‌బి లకు లోపాలు గల నోట్ల యొక్క మార్పిడికి సంబంధించి పూర్తి అధికారాలు అప్పగించడం/సంబంధిత విధాన చర్యలు |
| నెవై.నెం.1064/సిఎల్-1/76-77 | 09.8.1976 | శిధిలమైన నోట్లు మరియు కొద్దిగా పాడైపోయిన నోట్ల మార్పిడి సదుపాయాన్ని ప్రజలకు కల్పించడం |
| నెవై.నెం.386/08.07.13/2000-2001 | 16.11.2000 | రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (నోట్ **రిఫండ్**) నివంధనలు 1975 - పబ్లిక్/ప్రైవేటురంగ బ్యాంకుల కరెన్సీ ఛెస్ట్ శాఖలకు నోట్ల మార్పిడికి సంబంధించిన పూర్తి అధికారాల అప్పగింపు |
| జి-11/08.07.18/2001-02 | 02.11.2001 | రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (నోట్ **రిఫండ్**) నిబంధనలు 1975- పబ్లిక్/ ప్రైవేటురంగ బ్యాంకుల యొక్క కరెన్సీ ఛెస్ట్ శాఖలకు నోట్ల మార్పిడికి సంబంధించిన పూర్తి అధికారాలను అప్పగింపు |
| డిసిఎం (ఆర్ఎంఎంటి) నెం.404/ 11.37.01/2003-04 | 09.10.2003 | నాణేల యొక్క స్వీకరణ మరియు నోట్ల అందుబాటు |
| డిసిఎం (ఎన్-ఇ) నెం. 310/08.07.18/2003-04 | 19.01.2004 | నోట్లు మరియు నాణేల యొక్క మార్పిడికి సదుపాయాలను |

| | | |
|---|---|---|
| | | ప్రజలకు కల్పించడం |
| డిసిఎం (ఆర్ఎంఎంటి) నెం.1181 /11-37-01/2003-04 | 05.04.2004 | నాణేల స్వీకరణ |
| 8/సిఎల్-1/(పిఎస్‌బి)/90/91 | 17.8.1990 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - పి.ఎస్.బి.లకు పూర్తి అధికారాలను అప్పగించే పథకం |
| జి-123/సిఎల్-1 (పిఎస్‌బి) జనరల్ - 89/90 | 07-5-1990 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు పూర్తి అధికారాలను అప్పగించే పథకం (సవరణ) |
| జి-108/సిఎల్-1 (పిఎస్‌బి) జనరల్ - 89/90 | 03-4-1990 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు 1989 - రు.500/-ల ముఖవిలువలో లోపాలు గల నోట్లు - పిఎస్‌బిల శాఖలలోనోట్ల యొక్క మార్పిడి |
| జి-8/సిఎల్-1 (పిఎస్‌బి) - 89-90 | 12-7-1989 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - ఆర్‌బిఐ జారీ కార్యాలయాల స్టాంపు చే "టు క్లెయింమ్స్" అన్న ముద్ర వేయబడిన లోపాలు గల నోట్లు. |
| జి-84/సిఎల్-1(పిఎస్‌బి) 88/89 | 17-3-1989 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు నోట్ల యొక్క పూర్తి మార్పిడి అధికారాల అప్పగింపు. |
| జి.66/సిఎల్-1 (పిఎస్‌బి) - 88/89 | 09-2-1989 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు అధికారాల అప్పగింపు - శిక్షణ |
| ఎస్.12/సిఎల్-1(పిఎస్‌బి) 88/89 | 30-9-1988 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనలు - ఉద్దేశపూర్వకంగా పాడుచేయబడిన నోట్లు - నిర్ణయించడం |
| జి-134/సిఎల్-1(పిఎస్‌బి)-87-88 | 25-5-1988 | ఆర్‌బిఐ (ఎన్ఆర్) నిబంధనల మేరకు పూర్తి అధికారాల |

| | | |
|---|---|---|
| | | అప్పగింపు కార్యక్రమాన్ని అమలుచేయడం |
| 192/సిఎల్/1 (పిఎస్‌బి)-86/87 | 02-6-1987 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - పిఎస్‌బి లకు పూర్తి అధికారాలను అప్పగించే పథకం |
| 189/సిఎల్-2/86-87 | 02-6-1987 | కరెన్సీ నోట్లపై వ్రాయడం ద్వారా వాటి యొక్క ఆకృతిని మార్చడం, లేదా సందేశాలను నినాదాలను వాటిమీద వ్రాయడం |
| 185/సిఎల్-1 (పిఎస్బి) 86/87 | 20-5-1987 | ఆర్‌బిఐ (ఎన్‌ఆర్) నిబంధనలు - లోపాలు గల నోట్లపై ‘పే’ మరియు ‘రిజెక్ట్’ స్టాంపులను ముద్రించటం |